ఆదరించండి..అండగా ఉంటా!

- వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి


ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అర్ధవీడు (బేస్తవారిపేట): ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరిస్తే అన్ని విధాలా ఉండగా నిలబడతానని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పాపినేనిపల్లె, అంచంపేట, బొల్లుపల్లె, అర్ధవీడు, చిమలేటిపల్లి, దొనకొండ, వీరభద్రాపురం, కొత్తూరు, అయ్యవారిపల్లె, చిన్నకందుకూరు, పెద్ద కందుకూరు, శంఖరాపురం, మొహిద్దీన్‌పురం, భోగోలు గ్రామాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో ప్రజలకు అదనపు ప్రయోజనాలను చేకూర్చేలా ఉందన్నారు. చంద్రబాబులా ఆచరణ సాధ్యంకాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు వాటిని తుంగలో తొక్కేలా జగనన్న వ్యవహరించరన్నారు. ప్రజలకు మేలు చేకూరేలా అమలు చేయగల వాటినే మేనిఫెస్టోలో పొందుపరచారని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగిస్తూ రానున్న ఐదేళ్లలో మరింత అదనపు ప్రయోజనం చేకూరేలా మ్యానిఫెస్టోను విడుదల చేశారన్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.3 వేల సామాజిక పింఛన్ రూ.3,500కు, రైతులకు రైతు భరోసాను రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని, అందుకోసం ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కేపీ కోరారు. ఎంపీపీ ఎం వెంకట్రావ్, జెడ్పీటీసీ చెన్ను విజయ, వైస్ ఎంపీపీ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ రవికుమార్ యాదవ్, మండల సచివాలయ కన్వీనర్ పోతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు మునగాల వసంతమ్మ, ఏ.వెంకటేశ్వర్లు, సీహెచ్ వెంకటరెడ్డి, కె.రామకృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదిలిలో చెవిరెడ్డి ఎన్నికల ప్రచారం

- పట్టణ మహిళలతో మాటామంతీ


ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

పొదిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తోందని, అన్ని వర్గాలకు వారికి మేలు జరిగిందని వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక 20వ వార్డులో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబును అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని చెప్పారు. అధిక నిధులు సాధించి పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. తిరిగి జగనన్నను సీఎం చేసుకోవటం ద్వారా మరింత మేలు జరుగుతుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కేవీ రమణారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సాయిరాజేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు జి.చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్, మండల కన్వీనర్ డి.శ్రీనివాసరెడ్డి, పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి యక్కలి శేషగిరిరావు, కొత్తూరి శ్రీను పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీకి త్రైత సిద్ధాంతం సభ్యుల మద్దతు


తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

అర్ధవీడు (బేస్తవారిపేట): ఎమ్మెల్యేకి కేపీ నాగార్జునరెడ్డికి త్రైత సిద్ధాంతం సభ్యులు మద్దతు ప్రకటించారు. మండలంలోని అచ్చంపేటలో ఆదివారం ఎమ్మెల్యేను కలిసి వైఎస్సార్ సీపీ గెలుపు కోసం తమ వంతు సాయం చేస్తామని ప్రకటించారు. త్రైత సిద్ధాంతం తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంతం సభ్యులు ఎస్.శ్రీనివాసరెడ్డి, జి.తిరుపతయ్య, కె.శ్రీనివాసులు, పి.మస్తాన్, రమేష్, కె.రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, కె.లక్ష్మి, ఐ.లక్ష్మి, రాజేశ్వరి, కె.శ్రీదేవి, నారాయణ, సరస్వతి, నారాయణ, శేఖర్ పాల్గొన్నారు.

చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం


ప్రజలతో మాట్లాడుతున్న చైతన్య వేదిక నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: చైతన్య వేదిక వ్యవస్థాపక కార్యదర్శి పుష్పరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని కొమ్ముునూరులో ఆదివారం గాయక బృందం ఎన్నికల ప్రచారం చేసింది. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు పాటల రూపంలో వివరించింది. చైతన్య వేదిక అధ్యక్షుడు కొండా తిరుపతిరెడ్డి, కార్యదర్శి ఎస్ఎం బాషా, ఎంపీటీసీ మల్లెబోయిన నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు మంద వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన సీఐకి ప్రశంసలు


ఎస్పీ నుంచి ప్రశంసపత్రం అందుకుంటున్న సీఐ

మార్కాపురం: ఇటీవల గిద్దలూరులో జరిగిన ఒక హత్య కేసులో నిందితులను 24 గంటల్లోనే అరెస్టు చేసి కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన సీఐ ఆవుల వెంకటేశ్వర్లును ఎస్పీ సుమిత్ సునీల్ గరుడ్ అభినందించారు. ఆదివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ప్రశంసపత్రాన్ని ఎస్పీ అందించారు. నేర నియంత్రణలో, కేసుల పరిశోధనలో నిందితులను త్వరగా పట్టుకోవాలని, త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముందుస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత ఎన్నికల్లో గొడవలు జరిగిన పోలింగ్ కేంద్రాలు, గ్రామాల్లో సందర్శించి ప్రజలకు ధైర్యం చెప్పి స్వేచ్ఛగా ఓటు వేసేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రౌడీ షీటర్ కదలికలపై నిఘా పెట్టాలని చెప్పారు. ఎస్పీతో పాటు డీఎస్పీ బాలసుందరరావు ఉన్నారు.

అన్నా ప్రతి అడుగూ మార్కాపురం అభివృద్ధి వైపే


ప్రచారంలో పాల్గొన్న అన్నా కృష్ణచైతన్య

మార్కాపురం: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు వేసే ప్రతి అడుగూ మార్కాపురం నియోజకర్గ అభివృద్ధి వైపు ఉంటుందని ఆయన తనయుడు అన్నా కృష్ణచైతన్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తూర్పువీధిలో ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్నా రాంబాబు వ్యక్తిత్వం మార్కాపురం ప్రజలకు తెలుసని, ఆపదలో ఎవరైనా సహాయం కోసం వెళ్తే నేనున్నాంటు భరోసా ఇచ్చే మంచి వ్యక్తి అన్నా రాంబాబు అని, వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో జగనన్నను మరోసారి సీఎంను చేసుకునేందుకు ఆయన ఆశీస్సులతో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఆయన వెంట కౌన్సిలర్ డాక్టర్ కనకదుర్గ, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మారంరెడ్డి కిట్టు ఉన్నారు.

మీకు మంచి జరిగితేనే అన్నాకు ఓటేయండి


ప్రచారంలో అన్నా దుర్గాకుమారి

మార్కాపురం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో మంచి జరిగిందని భావిస్తేనే వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు సతీమణి దుర్గాకుమారి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఎస్సీబీసీ కాలనీలో ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా వారి అభివృద్ధికి సహకరించారని, దీంతో పాటు పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండేందుకు అమ్మఒడి, నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల అభివృద్ధి, పేద ప్రజలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించారన్నారు. వీటితో రైతు భరోసా, వైఎస్సార్ చేయూత, ఆసరా వంటి పథకాలు కూడా అందించి మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశాడని, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వివిధ అపార్టుమెంట్ల వద్ద ఆమెకు ఘన స్వాగతం పలికి ఫ్యాన్ గుర్తుకే ఓటేస్తామని ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారు. ఆమె వెంట పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

ముస్లింల చూపు వైఎస్సార్ సీపీ వైపు


ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకులు

మార్కాపురం: ఈ ఐదేళ్ల కాలంలో అర్హులైన ప్రతి ఒక్క ముస్లిం కుటుంబానికి ఏదొక రూపంలో సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని, వచ్చేనెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్నా రాంబాబు గెలుపును కాంక్షిస్తూ ఆదివారం పట్టణంలోని ఇస్లాంపేట, మసీదు ప్రాంతంలో వారు ఇంటింటా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ టీడీపీకి ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనన్నారు. రాష్ట్రంలో ఉనికేలేని బీజేపీని టీడీపీ నెత్తిన పెట్టుకుని మతతత్వ రాజకీయాలకు తెరలేపిందన్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ, ఎన్ఆర్పీ చట్టాలను అమలు పరిచి దేశంలో ముస్లింల ఉనికికే ప్రమాదం ఏర్పడేలా ఎన్డీఏ ప్రభుత్వం చేస్తోందన్నారు. హిజాబ్‌ను పూర్తిగా నిషేధిస్తారని, అక్కా చెల్లెళ్లు, ఆడపిల్లలు బుర్కా వేసుకుని బయట తిరిగే పరిస్థితి ఉండదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే మసీదుల్లో లౌడ్‌స్పీకర్ల ద్వారా ఇచ్చే అజా కూడా నిషేధం విధించే ప్రమాదం ఉందన్నారు. ముస్లిం సోదరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మగ్బుల్ బాషా, సామాజిక ఉద్యమకారులు నజీర్ అహ్మద్, చాంద్‌బాషా, కరీముల్లా, కో ఆప్షన్ సభ్యులు అమీరుల్లాఖాన్ పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధే జగనన్న లక్ష్యం


ప్రచారం చేస్తున్న కల్పనారెడ్డి

గిద్దలూరు రూరల్: గ్రామీణాభివృద్ధే జగనన్న లక్ష్యం అని వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ముండ్లపాడులో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రతి గ్రామంలో మెరుగైన సేవలు అందించిన జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాలన్నారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. జగనన్న ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేశారు. కేపీ నాగార్జునరెడ్డి అక్కలు పద్మ, అరుణ, ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బి.ఓబులరావు, కలువా సుబ్బారావు, రంగారెడ్డి పాల్గొన్నారు.

మురళీకృష్ణ అలంకారంలో చెన్నకేశవుడు


నగరోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా కుటుంబ సభ్యులు

మార్కాపురం టౌన్: శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారు మురళీకృష్ణ అలంకారంలో పొన్న వాహనంపై ఆదివారం ఉదయం భక్తులకు దర్శనమిచ్చారు. చెన్నకేశవ స్వామి వారికి పుష్పాలంకారం, అర్చన, నివేదన, మంగళహారతి కార్యక్రమాలను ఆలయ అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, అర్చక బృందం నిర్వహించిన అనంతరం స్వామి వారికి నాలుగు మాఢ వీధుల్లో నగరోత్సవం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలి రావడంతో ప్రధాన వీధులు ప్రజలు, భక్తులతో నిండిపోయాయి. స్వామివారి పల్లకి సేవలో గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఏర్పాట్లను ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పి.కేశవరావు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించగా పలువురు ప్రముఖులు, అధికారులు, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా కోలాటం, డప్పు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

తర్లుపాడు: ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుమిత్ సునీల్ హెచ్చరించారు. ఆదివారం తర్లుపాడు మండలంలోని గోరుగుంతలపాడులో ఎన్నికల నిబంధనలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల రోజు ప్రతిఒక్కరూ ప్రశాంతంగా ఉండాలని, ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి, పోలీసులకు సహకరించాలని కోరారు. బందోబస్తు సమర్థంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో దర్శి డీఎస్పీ అశోక్‌వర్ధన్, సీఐ మల్లికార్జున్, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

తురిమెళ్లలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం


తురిమెళ్లలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు శ్రీలత

కంభం: గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు శ్రీలత ఆదివారం మండలంలోని తురిమెళ్ల పంచాయతీ పరిధిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ద్వారా పార్టీలకు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటి వద్దకే చేరవేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలకు తెలిపారు. గిద్దలూరులో కేపీ నాగార్జునరెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, ఎంపీటీసీ ఖాసింబీ, సుబ్బారాయుడు, యేలం శివ, రజియా, లక్ష్మీరెడ్డి, నాయబ్ రసూల్, శ్రీను, కిశోర్, రెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పొదిలిలో మహిళల విస్తృత ప్రచారం


ప్రచారంలో మహిళలు

పొదిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా పట్టణంలోని పలు వార్డుల్లో మహిళలు విస్తృతంగా ప్రచారం చేశారు. ఆదివారం 20వ వార్డులో ప్రచారం జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు అనూష, కూతురు సౌజన్యల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. అక్కా చెల్లెమ్మలకు జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రెట్టింపు మేళ్లు జరుగుతాయనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్, సానికొమ్ము ప్రత్యూషరెడ్డి, దోర్నాల వరలక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ గౌసియా పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికల ప్రభంజనం


వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అన్నా

తర్లుపాడు: మండలంలోని బుడ్డపల్లిలో టీడీపీకి చెందిన 50 కుటుంబాలుఆదివారం వైఎస్సార్ సీపీలో చేరాయి. మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు వారికి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరం కష్టపడి పనిచేద్దామని, సంక్షేమం, అభివృద్ధి కోసం జగనన్నను మరోమారు గెలిపించుకుందామని అన్నా పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సర్పంచ్ పెద్ద మస్తాన్‌ను అన్నాఅభినందించారు.